రాష్ట్రస్థాయిలో జిల్లాకు ద్వితీయ స్థానం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: కడపలో జరిగిన రాష్ట్రస్థాయి చెకుముకి సంబరాల్లో ద్వితీయ స్థానాన్ని పొందిన చిత్తూరు జిల్లా గోనుగూర్ జెడ్‌పి హైస్కూల్ విద్యార్థులకు, వారికి కోచింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులు మధుకుమార్‌కు జిల్లా జేవివి కార్యవర్గ అభినందనలు తెలిపింది. చెకుముకి పోటీల్లో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం రావడం పట్ల అభినందనీయమని పేర్కొన్నారు.

విద్యార్థులను అభినందిస్తున్న జెవివి నాయకులు

యువతీ యువకులు క్రీడల్లో రాణించాలి

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: యువతీయువకులు క్రీడల్లో రాణించాలని రాష్ట్ర మంత్రి పెద్దరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చెన్నై బిట్స్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా పోటీలు జరిగాయి. ముఖ్యఅతిథిగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎంపీ రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ కుమార్‌రాజా మాట్లాడుతూ వాలీబాల్ క్రీడ మైదానంలో గ్యాలరీ నిర్మించుకునేందుకు నిధులు మంజూరు చేయాలని మంత్రికి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి పెద్దరెడ్డి మాట్లాడుతూ యువతీ యువకులు క్రీడల పట్ల ఆసక్తి చూపాలని, క్రీడల వలన ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని అన్నారు. క్రీడాశాఖతో సంప్రదించి నిధులు మంజూరు చేస్తామన్నారు. అనంతరం మహిళలు ఆడుతున్న వాలీబాల్‌ని తిలకించి పరిచయ కార్యక్రమం జరిగింది. వైస్‌ఎంపీపీ శిరీష్‌రెడ్డి, క్రీడాకారులు తులసిరెడ్డి, మురారి, సుదర్శనం నాయుడు, బాబు నాయుడు, మాజీ సర్పంచ్ కష్ణమూర్తి, ఉపసర్పంచ్ కామరాజు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సచివాలయాలు : మంత్రి పెద్దిరెడ్డి

రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించేందుకు సచివాలయ వ్యవస్థని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేస్తున్నారని రాష్ట్ర అటవీ, విద్యుత్, శాస్త్రసాంకేతిక, పర్యావరణ భూగర్భ గనుల శాఖమంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని నెహ్రూ వీధిలో నిర్మించిన సచివాలయం-1 (ఒక్కొక్కటి రూ. 40 లక్షలతో నిర్మించిన భవనాలు) ఇందిరమ్మ కాలనీలో సచివాలయం-2 ప్రారంభించారు. అలాగే రూ.21.75 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రమును చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఎన్.రెడ్డప్ప, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రజల ఇంటి వద్దకే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు సచివాలయ వ్యవస్థను, వాలంటరీ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు పారదర్శకంగా అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. సచివాలయాలు, ఆర్‌బికెలు, డాక్టర్ వైఎస్ఆర్ హెల్త్‌క్లినిక్‌ల నిర్మాణాల ద్వారా ప్రతిగ్రామం ముఖచిత్రం మారుతొందని అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రామచంద్రరెడ్డి, టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, రాష్ట్ర జానపద కళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, జడ్పీ వైస్‌చైర్మన్ ధనుంజయరెడ్డి, జెడ్పీ మాజీచైర్మన్ కుమార్‌రాజా, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి సోమశేఖర్, సర్పంచ్ ఉమాదేవి, వైస్‌ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జయ కుమార్, పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం దిశగా పంచాయతీలు

చెత్తతో సంపద తయారీకి ప్రాధాన్యత

జిల్లా పంచాయతీ అధికారిణి లక్ష్మి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామ సర్వరాజ్యం దిశగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను రూపొందిస్తోంది. ఈ మేరకు గ్రామపంచాయతీల్లో పారిశుధ్య, తాగునీటి సరఫరా, సంపద తయారీ కేంద్రాలకు ప్రాధాన్యత ఇస్తున్నాము. చిత్తూరు జిల్లాలో చిత్తూరు, పలమనేరు, నగరి, కుప్పం రెవెన్యూ డివిజన్లు ఉన్నాయి. 31 మండలాల పరిధిలో 516 సెక్రటేరియట్లు, మేజర్ 11, మైనర్ 686 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొత్తం 697 గ్రామ పంచాయలు చిత్తూరు జిల్లా పరిధిలోకి వస్తాయి. 36,7,659 గృహాలు, 15,14,050 జనాభా ఉన్నారు. 691మంది ఎన్నికైన సర్పంచ్‌లున్నారు. గ్రామ సర్వరాజ్యం దిశగా గ్రామ పంచాయతీలకు సర్వధికారాలు ఉన్నాయి. ఆయా గ్రామ పంచాయితీలను అభివృద్ధి చేసుకొనేలా స్థానికంగా ఆదాయం పెంచుకోవడంతో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక తాగునీరు, రోడ్లు, వీధిలైట్లు, డ్రైనేజి పారిశుధ్యం వంటి సౌకర్యాలను కల్పించాల్సి ఉంటుంది.

జిల్లాలోని 697 గ్రామ పంచాయితీలకు పంచాయితీల అభివృద్ధి కోసం వివిధ రకాల పనుల నిమిత్తం 2021- 2022 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.46,48,46,693కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. పంచాయితీలకు వచ్చిన నిధుల్లో 15వ ఆర్థిక సంఘం టైడ్, అన్‌టైడ్ నిధులు, తలసరి గ్రాంట్, సీనరేజ్‌గ్రాంట్, వృత్తిపన్ను, సర్పంచుల గౌరవేతనం, ఏకగ్రీవ పంచాయతీ గ్రాంట్, లైబ్రరీ గ్రాంట్లున్నాయి.

ప్రజాశక్తి: జగన్న స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం ఎన్ని పంచాయతీల్లో అమలు చేస్తున్నారు?

డిపిఒ: ఈ పథకం 2021 అక్టోబర్‌లో ప్రారంభించారు. నేటి వరకు 578 గ్రామపంచాయతీల్లో సాలిడ్ వెల్త్‌ప్రాసెసింగ్ సెంటర్‌లను నిర్మించడమైంది. ఇందులో 578 వాడుకలో ఉన్నాయి. 1,551 మంది క్లాప్ మిత్రలు ప్రతిఇంటి నుండి తడి, పోడి చెత్త సేకరించి వాటిని వేరు చేసి ఎరువుల తయారీ చేస్తున్నారు. ఈ కార్యక్రమం సక్రమంగా జరిగేలా పంచాయతీ కార్యదర్శ తప్పనిసరిగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాల్సి ఉంటుంది.

లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి

ప్రజాశక్తి: మనం మన పరిశుభ్రత కార్యక్రమం అమలు తీరు ఎలా ఉంది..?

డిపిఒ: ఈ కార్యక్రమం క్రింద 697 గ్రామ పంచాయిలకు గాను 578 పంచాయతీల్లో సాలిడ్ వెల్త్ ప్రాసెసింగ్ సెంటర్లను నిర్మించాము. ఇందులో 578 వాడకంలో ఉన్నాయి. కొత్తగా జిల్లాకు 45 మంజూరు కానున్నాయి. మరో 74 అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. 1,153 ట్రైసైకిల్స్, 665 ఇన్సునేటర్స్, 703 టాయిలెట్ క్లీనర్స్, 23 డిజిల్ ఆటోలు, 513 ఫాగ్ మెషిన్లు, 32 ట్రాక్టర్స్‌ను పంచాయితీలకు సరఫరా చేశాము.

ప్రజాశక్తి: స్వామిమిత్ర సర్వే వల్ల ప్రయోజనం ఏమిటి...?

ఇంటర్వ్యూ

డిపిఒ: స్వామిమిత్ర సర్వే డ్రోన్ టెక్నాలజీ ద్వార గ్రామ పంచాయతీలోని గ్రామ కంఠంలో ఉన్న గృహాలు, ఆస్తులను సర్వే చేయడంతో పాటు జగనన్న శాశ్వత భూహక్కు, భూసంరక్ష పథకం లబ్ధిదార్లకు ప్రయోజనం కలుగుతుంది. లబ్ధిదార్ల పరిధిలో ఉన్న భూముల వివరాలును భూసంరక్ష పథకం పత్రాల ద్వారా అందించడం జరుగుతుంది. బ్యాంకుల నుండీ ప్రయోజనాలు, రుణాలు పొందేందుకు ప్రభుత్వం అందించే పత్రాలు ఉపయోగపడతాయి. జిల్లాలో 171 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేయడం జరిగింది. 22 గ్రామాలు గ్రౌండ్ ట్రుతింగ్ పనులు పూర్తి చేశాము, మరో మూడు గ్రామాల్లో పనులు జరుగుతున్నాయి. 7 గ్రామాలు పత్రాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి.

ప్రజాశక్తి: ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల పరిస్థితి ఏమిటి?

డిపిఒ: ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. 18 ఏకగ్రీవ గ్రామ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.135 కోట్లు విడుదల చేసింది. రెండో విడతలో మరో ఎనిమిది కోట్లు విడుదలయ్యాయి. రెండో విడతలో కోటి రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఏకగ్రీవ పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులకు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది.

ప్రశాంతంగా కానిస్టేబుల్ రాత పరీక్ష

1,1254 మంది హాజరు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక పరీక్షల ప్రక్రియను జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి పట్టణంలోని పివికెఎన్ కాలేజ్, విజయం కాలేజీ కేంద్రాలను సందర్శించి అక్కడ పరీక్షల తీరును తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల సీటింగ్ ఇతర సౌకర్యాల సమీక్షతో పాటు నియమనిబంధనల ప్రకారం పరీక్షలు ఎలా నిర్వహించాలో ఇన్విజిలేటర్లకు సూచనలు చేశారు. కాపీయింగ్, తదితర అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా జరిగేలా పక్కాగాచర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు పట్టణంలోని మొత్తం 33కేంద్రాల్లో పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రిలిమినరీ పరీక్షలు జరుగుతున్నాయని, పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ప్రతి సెంటర్‌లో ఒక ఎస్ఐ సిబ్బంది, బిడి టీముతో పకడ్బందీగా భద్రతా ఏర్పాటు చేయడం జరిగింది. పట్టణంలోని పరీక్ష కేంద్రాల్లో 452మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి రెండు సెంటర్లకు సిఐ స్థాయిలో, ప్రతి నాలుగు సెంటర్లకు డిఎస్‌పి స్థాయిలో ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ఏర్పాటు చేశామని ఎస్‌పి తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్స్ వెలుపల 144 సెక్షన్ అమలులో పెట్టామన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనుమానిత వ్యక్తులు ఉన్నట్లు తెలిస్తే వెంటనే అదుపులోకి తీసుకొని చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసరాలలో జిరాక్స్ సెంటర్లు మూసేయించాం. ప్రశాంతంగా, సజావుగా పరీక్షలు నిర్వహించేలా అన్నిచర్యలు తీసుకున్నామన్నారు. మధ్యాహ్నం ఒంటి గంటతో పరీక్షలు ముగిశాక ఆపత్రాలు స్ట్రాంగు రూంలకు వెళ్లేంత వరకు పటిష్ట భద్రతా చర్యలు ఉంటాయని ఎస్పీ తెలిపారు. 1,2196 మంది అభ్యర్థులలో 1,1254 మంది హాజరవగా 942మంది గైర్వహాజరు అయ్యారు. వీరిలో పురుషులు 9,719మంది ఉండగా 9026 హాజరయ్యారు, 693 మంది గైరవ్హాజరు అవ్వగా మహిళా అభ్యర్థులు 2,477 మందిలో 2,228 హాజరయ్యారు, 249 మంది గైరవ్హాజరు అయ్యారు.

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి

అణచివేతలతో ఉద్యమాలను ఆపలేరు

ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: న్యాయమైన సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలను అణచివేతలు, నిర్బంధాలతో ఎవ్వరూ ఆపలేరని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఎస్‌టియు చిత్తూరు జిల్లా వార్షిక కౌన్సిల్ సమావేశం ఆదివారం ఉదయం స్థానిక విజయం విద్యాసంస్థల సమావేశ మందిరంలో దేవరాజులరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ కొందరు అధికారుల వైఖరి వల్ల విద్యారంగంలో తీవ్ర గందరగోళం నెలకొంటోందని విమర్శించారు. ప్రతి అంశంలోనూ ఉపాధ్యాయులు తీవ్ర నిరాశ నిస్పహలలో ఉన్నారన్నారు. సిపిఎస్ విషయంలో ప్రభుత్వం తన హామీని నిలబెట్టుకునే వరకు రాజీలేని పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తాత్కాలిక పదోన్నతుల పేరుతో, సర్దుబాట్లు పేరుతో ఉపాధ్యాయులకు నష్టం కలిగించడం సరికాదన్నారు. సెకండరీ గ్రేడ్ టీచర్లు తీవ్ర పనిఒత్తిడితో సతమతం అవుతున్నారని తెలిపారు. డిఎస్సీ నియామకాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉద్యమ నాయకులను గెలిపించాలని కోరారు. సమావేశానికి ముందు సీనియర్ నాయకులు బాలచంద్రారెడ్డి ఎస్టీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. కౌన్సిల్ కు ముందు మరణించిన వారికి సంతాపం తెలిపారు. ఎస్టీయూ చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు పెద్దిరెడ్డి దేవరాజులురెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కౌన్సిల్ సమావేశంలో, ఉపాధ్యాయవాణి పత్రిక సంపాదకులు గాజుల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు గంటా మోహన్, పురుషోత్తం, లోకనాథరెడ్డి, హేమచంద్రారెడ్డి, శ్రీదేవి,జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడే మోహన్, ఆర్థిక కార్యదర్శి మదన్ మోహన్ రెడ్డి, తదితరులతో పాటు అన్ని మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

జిల్లా కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు సాయి శ్రీనివాస్

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం నేరమా..?

గ్రామంలో పర్యటించిన కెవిపిఎస్, ఐద్వా, వ్యవకాసం బృందం

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలం అలపల్లి గ్రామంలోని ఎస్‌సి, ఎస్‌టిలను ఊరిలోకి రాకుండా రహదారిపై ముళ్లకంప అడ్డుగా వేసిన పెత్తందారులపై చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అనూరి ఈశ్వర్, ఐద్వా జిల్లా కన్వీనర్ భువనేశ్వరి నాయకులతో కలిసి అలపల్లి గ్రామానికి చేరుకుని జరిగిన ఘటన గురించి గ్రామంలోని దళితులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వ్యవకాసం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు మాట్లాడుతూ మండలం అలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పెట్టినందుకు ఎస్సీ, ఎస్టీలను ఊరిలోకి రానీయకుండా సిమెంట్ రోడ్డు పైన వెళ్లడానికి దారి లేకుండా ముళ్ల కంపలు రాళ్లు వేసిన ఆధిపత్య అగ్రకుల దురహంకారులపై చర్యలు తీసుకోవాలన్నారు. దళితులకు స్వేచ్ఛా జీవితాన్ని అందించిన అంబేద్కర్ విగ్రహం గ్రామంలో ఏర్పాటు చేసుకోవడం నేరమా అని ప్రశ్నించారు. అగ్రకులాల పెత్తందారులు దళితులపై నిత్యం దాడులు చేస్తున్నా, వివక్ష చూపుతున్నా రక్షణ కల్పించాల్సిన పోలీసులు పెత్తందారులకు కొమ్ముకాస్తుండటం దారుణమన్నారు. రాజ్యంగం దళితులకు కల్పించిన హక్కులను కూడా వినియోగించుకునే పరిస్థితి మండలంలోని ఎస్సీఎస్టీలకు ఉండటం శోచనీయమన్నారు. దారి లేకుండా చేసిన వారిపై వెంటనే పోలీసులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో మళ్లీ ఇలాంటి సంఘటన తలెత్తితే దళిత సంఘాలు ప్రజాసంఘాలు ఉద్యమాల్ని తీవ్రతరం చేస్తామని తెలియజేశారు. వారి వెంట నాయకులు గిరి, వినోద్ ఉన్నారు.



ఆలపల్లి గ్రామాన్ని సందర్శించిన కెవిపిఎస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం బృందం

బోగస్ ఓట్లకు చిరునామా కుప్పం : డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి- కార్వేటినగరం: బోగస్ ఓట్లకు చిరునామాగా కుప్పం నియోజకవర్గం దేశంలోనే 35వేల బోగస్ ఓట్లతో మొదటి స్థానంలో నిలిచిందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి అన్నారు. చంద్రబాబు నాయుడు ఐదు సార్లు కుప్పం నుంచి బోగస్ ఓట్లు ద్వారానే అక్రమంగా అనైతికంగా విజయం సాధించారని, నైతికంగా, ప్రజస్వామ్యబద్ధంగా ఏనాడు విజయం సాధించలేదన్నారు. 40సంవత్సరం రాజకీయ అనుభవం, మూడుసార్లు ముఖ్యమంత్రి, మూడవసారి ప్రతిపక్ష నాయకుడిగా ప్రగల్భాలు పలికే ఓ చంద్రబాబు బోగస్ ఓట్లుద్వార గెలిచానని రాష్ట్ర ప్రజానీకానికి ఏందుకు చెప్పలేక పోతున్నావని ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసే నవరత్నాలు, సంక్షేమ పథకాలను ప్రచారం చేయలేని ఎల్లో మీడియా నేడు ఎన్నికల సంఘం కుప్పంలో వెలుగులోకి తెచ్చిన 35వేల బోగస్ ఓట్లు గురించి ఎందుకు ప్రచారం చేయడం లేదన్నారు. అన్యాయం ఎక్కడ జరిగిన ప్రశ్నిస్తానన్న దత్తపుత్రుడు ఎందుకు ప్రశ్నంచకుండా మౌనంగా ఉన్నారని విమర్శించారు. మీకు ఉపాధి ప్యాకేజీ కూడా అందినట్లుందని డిప్యూటీ సీఎం ఎద్దేవా చేశారు. గతంలో అధికారుల్ని భయపెట్టి దొంగ ఓటర్లను సష్టించిన నీచుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సంఘం ఇంకా లోతుగా విచారణ చేసి కుప్పంలో మిగిలిన బోగస్ ఓట్లును తొలగించాలని ఎన్నికల సంఘం కమీషనర్‌కి సూచించారు. రానున్న ఎన్నికల యుద్ధంలో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి పేదల పక్షాన పోరాటం చేయనున్నారని, చంద్రబాబు పేత్తందారుల అభివృద్ధి కోసం అధర్మం పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నాడని అన్నారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియాలు కంకణం కట్టుకుని చంద్రబాబు గెలుపు కోసం జగనన్న సువర్ణ పాలనపై విషపు ప్రచారం చేస్తున్నారని గుర్తుచేశారు. 2024లో ఎన్నికల్లో టీడీపీకీ మద్దతు తెలిపే పార్టీలన్ని భూస్థాపితం అవ్వడం ఖాయమన్నారు. ఎంపిపి లతబాలాజీ, మండల పార్టీ కన్వీనర్ ధనంజయవర్మ, పద్మనాభరెడ్డి, పట్నం ప్రభకార్రెడ్డి, పొన్నుస్వామి, శేషాద్రి, సుందర్రాజ్, మురగయ్య, విశ్వనాథరెడ్డి, పురంధర్ ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం నారాయణస్వామి

నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తోంది : మంత్రి

ప్రజాశక్తి- నగరి: నగరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక వ్యవహారాల, యువజన సర్వీసుల మరియు క్రీడాశాఖ మంత్రి ఆర్‌కె.రోజా పేర్కొన్నారు. నగరి మండలం దేశమ్మ గుడిలో నగరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా నూతనంగా నిర్మించిన పెట్రోల్ బంక్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగమోహన్‌రెడ్డి ప్రతిరోజు ప్రజలకు ఏమిచేయాలి, ఏవిధంగా అభివద్ధి చేయాలని ఆలోచిస్తారని అందుకే నగరి నియోజకవర్గంలో ప్రతిరోజు భూమిపూజ కానీ, ప్రారంభోత్సవం కానీ నిర్వహిస్తూ అభివద్ధి మరియు సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు. జిల్లాలో పీహెచ్‌సిల రెన్యూవేషన్‌లో, అర్బన్ పీహెచ్సీల ప్రారంభోత్సవంలో ముందున్నామని తెలిపారు. నగరి పిఏసిఎస్ పాతభవనం స్థానంలో కొత్తగా భవనం నిర్మించి, ఆదాయవనరుల కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి, ప్రస్తుతం హెచ్‌పి పెట్రోల్ బంక్‌ను మంజూరు చేయించి ప్రారంభోత్సవం చేస్తున్నామని వివరించారు. నియోజకవర్గంలో రైతు సోదరులు తమ పిల్లలకు పెళ్లిళ్లు చేయడానికి కల్యాణ మండపం నిర్మిస్తామని తెలిపారు. ముక్కలకండ్రిగ వద్ద 46కోట్లలతో నిర్మిస్తున్న ట్యాంక్ నిర్మాణం వలన భూగర్భ జలాలు పెరిగి తాగునీరు, సాగు నీరు మరింత అందుబాటులోనికి వస్తాయన్నారు. అప్కాబ్ ఛైర్మన్ ఝాన్సీరాణి, డీసీసీబీ ఛైర్మన్ రెడ్డమ్మ కృష్ణమూర్తి, వైస్ ఛైర్మన్ కరుణాకర్ చౌదరి, డీసీసీబీ సీఈఓ మనోహర్ గౌడ్, డీసీఓ బ్రహ్మానందరెడ్డి, డీల్ సిఓ వనజరెడ్డి, తుడా సెక్రటరీ లక్ష్మీ, హెచ్‌పిసిఎల్ సీనియర్ మేనేజర్లు రెడ్డి ప్రసాద్, ఉదయ్ కార్తికేయన్, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం మంత్రి ఆర్‌కె రోజా సమక్షంలో మండలంలోని మేళపట్లు గ్రామ సర్పంచ్ మద్దతుదారుల టిడిపి నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవి ప్రకాష్, నాయకులు గోవిందన్, మునిరత్నం, శంకర్, ఎస్.దేశన్, గోపి, దేసయ్య, సురేష్, దండు మరియమ్మ, వాసు, వెంకటేశులతో పాటు 120 మంది పార్టీలో చేరగా వారికి మంత్రి రోజా కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట మండల ఎంపీపీ భార్గవి భాస్కర్, వైస్‌ఎంపీపీ కన్నెప్పన్ ఉన్నారు.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరాలి

ఎంఎల్‌ఏ ఆరణి శ్రీనివాసులు

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆరణి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆదివారం గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని గుడిపాల మండలం, చీలాపల్లి సచివాలయం, మోగరాలపల్లి నుంచి చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్స్‌తో కలిసి గ్రామంలోని ప్రతి ఇంటి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అందింది లేనిది స్వయంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజలు డ్రైనేజీ, సిసి రోడ్లు, కల్వర్టు, వాటర్ పైప్లైన్, హౌజ్ సైట్స్ లేవు అని స్థానికులు సమస్యలను ఎమ్మెల్యే దష్టికి తీసుకొచ్చారు. సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకి సూచించారు. మోగరాలపల్లి సర్పంచ్ సోఫియా గ్లోరీ, ఎంపిటిసి యోవాన్ మండల అధ్యక్షులు ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ జనార్ధన్, వైస్ జడ్పీ చైర్మన్ రమ్య, సర్పంచులు రజనీకాంత్, సుధాకర్ నాయుడు, సింగల్ విండో చైర్మన్ శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రాజారెడ్డి, ఎంపిటిసి మొగిలి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించాలి

ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శివయ్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం ఆదివారం జిల్లా అధ్యక్షులు శివయ్య అధ్యక్షతన జరిగింది. పివికెయన్ డిగ్రీ కాలేజీ జిల్లా కార్యాలయంలో ఈసమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షులు శివయ్య మాట్లాడుతూ ఉద్యోగులు వివిధ రకాల సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులు ఏదైనా సమస్యలుంటే తాలూకా లేదా జిల్లా కార్యవర్గం దష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎప్పుడు ముందుంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగులకు జీతభత్యాలు సకాలంలో రావడంలేదని వారికి చెందాల్సిన నగదు ప్రభుత్వం సకాలంలో అందించడం లేదని మన యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కేఆర్ సూర్యనారాయణ, జి.ఆస్కారావ్ రెండు రోజుల క్రితం గవర్నర్‌ను కలిసి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. దీనిపై ప్రభుత్వంలో కదలిక వచ్చిందని మన యూనియన్ భజనతో కాదు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు బాధ్యతతో పనిచేస్తున్నదని చెప్పడానికి ఇదో నిదర్శనమన్నారు. మన యూనియన్ నూతనంగా ఏర్పాటు అయిందని సంఘ బలోపేతానికి నిధులు ఎంతైనా అవసరమన్నారు. ఈవిషయాన్ని దష్టిలో ఉంచుకొని జిల్లా కార్యవర్గం తాలూకా అధ్యక్షకార్యదర్శులు వారివారి పరిధిలో యూనియన్ మెంబర్‌షిప్‌ను అధిక సంఖ్యలో నమోదు చేయాలన్నారు. రానున్న కాలంలో ఉద్యోగుల సమస్యలపై ఉద్యమబాటకు సన్నద్ధమవుతున్నామని రాష్ట్ర కార్యవర్గం పిలుపు విచ్చిన వెంటనే తాలూకా స్థాయి నుండి అన్ని శాఖల ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి ఉద్యమించాల్సిన సమయం దగ్గరలో ఉందని జిల్లా అధ్యక్షులు శివయ్య స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శి హరి ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ మన రాష్ట్ర నాయకత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చిత్తూరు జిల్లాలోని ఉద్యోగులు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోగా కొన్ని సంఘాల నాయకులు మన సంఘంపై విమర్శలు గుప్పిస్తున్నారని అలాంటి వాటి గూర్చి ఎవ్వరూ పట్టించుకోవద్దన్నారు. జిల్లా వైస్‌ప్రెసిడెంట్స్ నరేష్ బాబు, హేమాద్రి, గౌరీ శంకర్, రవి కిరణ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ సాయి శంకర్ రెడ్డి, గంగాధర్, రవికుమార్, హరిప్రసాద్, మహిళా అధ్యక్షురాలు భాగ్యమేరి, కార్యదర్శి లలిత, కోశాధికారి శైలజ, పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు శివయ్య

జిల్లా స్థాయిలో యాదమరి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-యాదమరి: చిత్తూరు జిల్లాస్థాయిలో యాదమరి ఉన్నత పాఠశాల, కె.గొల్ల పల్లె ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజా, రమేష్ బాబు తెలిపారు. ఆదివారం జిల్లా వైద్యశాఖ వారు నిర్వహించిన సేవ్ గర్ల్ చైల్డ్ అనే విషయంపై డ్రాయింగ్, వ్యాస రచన నిర్వహించారు. డ్రాయింగ్ పోటీలో యాదమరి విద్యార్థి చరణ్ ప్రథమ బహుమతి, వక్తృత్వ పోటీలో కె గొల్లపల్లె విద్యార్థి మాలవిక ద్వితీయ బహుమతి పొందారు. ప్రథమ బహుమతికి రూ.10 వేలు, ద్వితీయ బహుమతి రూ.5 వేలను ఈనెల 24 తేదీన జిల్లా కలెక్టర్ ద్వారా అందుకుంటారని విద్యాశాఖ అధికారి రుక్మిణీ మ్మ తెలిపారు.

గిడుగు వెంకట రామ్మూర్తికి ఘన నివాళి

ప్రజాశక్తి-పలమనేరు: తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు వర్ధంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. సంస్థ అధ్యక్షులు తులసినాథం నాయుడు, రచయితలు మాధవరెడ్డి, జొన్నవిత్తుల శ్రీరామచంద్ర మూర్తి, శివశంకర్ రెడ్డి, పుష్ప, నీలిమ, చంద్రశేఖరయ్యి, అభి దాలి,సుదర్శనాచారి, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-పలమనేరు: రోడ్డు ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలు.. నిబంధనలు ప్రతిఒక్కరూ పాటించాలని పలమనేరు మోటార్ రవాణా తనిఖీ అధికారి ఆంజనేయ ప్రసాద్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక రవాణా తనిఖీ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలు పాటించాలని డ్రైవర్లకు, ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల తనిఖీ అధికారి ఎం జె సి భూషణ్ రెడ్డి, సహాయ మోటార్ వాహన తనిఖీ అధికారులు దీపిక, హరి కిషోర్ లు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-వెదురుకుప్పం: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బొమ్మాయిపల్లి పంచాయతీ తెట్టుగుంటపల్లి, తోటానపల్లి గ్రామ యువత ఆధ్వర్యంలో సంక్రాంతి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఇందులో విజయం సాధించిన వారికి టీడీపీ మండలాధ్యక్షులు లోకనాథరెడ్డి , తెట్టుగుంటపల్లి కి చెందిన గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ మీడియా కోఆర్డినేటర్ కిషన్‌చంద్, తోటానపల్లి గ్రామానికి చెందిన నాగార్జున, విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిర్వాకులు వినోద్, లక్ష్మణ్, పవన్, బాలాజీ, తేజ, నాయకులు, బుజ్జి బాబు, మొగిలయ్య , మురగయ్య, మురళి , రామచంద్ర , చిరంజవి , గురవయ్య, మునిగురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎగువకన్నికాపురంలో ఎడ్ల పందాలు

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని ఎగువకన్నికాపురం గ్రామంలో ఎడ్ల పందాలను ఆదివారం గ్రామస్థులు నిర్వహించారు. సంబరాలను తిలకించేందుకు, ఎద్దులను నిలవరించి వాటి కొమ్ములకు కట్టిన పట్టీలను చేజిక్కించుకునేందుకు చుట్టుపక్కల పంచాయతీల నుంచి జనం తరలివచ్చారు. ఎద్దులను నిలువరించే ప్రయత్నంలో ఓ యువకుడికి రక్త గాయాలయ్యాయి.

లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దాం

ప్రజాశక్తి -రామకుప్పం: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ సీఎం పీఏ మనోహర్ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మునస్వామి తెలిపారు. ఆదివారం స్థానిక సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ప్రాంగణంలో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ కుప్పం నియోజకవర్గం నుంచి ఇచ్ఛాపురం వరకు యువగళం పేరుతో 4 వందల రోజులు, 4 వేల కిలోమీటర్లు తన సుదీర్ఘ పాదయాత్రను విజయవంతం చేసేందుకు మండల టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి నరసింహులు, నేతలు శ్రీనివాసుల రెడ్డి, గంట్లప్ప గౌడు, నారాయణ చారి, చిన్ని కష్ణ, చలపతి, సుబ్రి, మనోహర్, జయశంకర్, మహమ్మద్ రఫీ ,విశ్వనాథ్, వెంకటాచలం ,శంకరాచలం, వెంకటరమణ, అమర్, ఆదిల్, మంజునాథ్, చంద్రశేఖర్, మురళి, రఘు తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలంలో ఆదివారం మండల పార్టీ అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో మండల టీడీపీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈనెల 27, 28 29 తేదీలలో నారా లోకేష్ పాదయాత్ర కుప్పం నియోజకవర్గంలో ఉంటుందని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని.. ప్రతి ఒక్క తెలుగుదేశం కార్యకర్త ఈ కార్యక్రమానికి హాజరుకావాలన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ జెడ్పిటిసి బేటప్ప నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ మునిరాజు, సర్పంచులు ఎల్లప్ప, గోపాల్, వెంకటేష్, నారాయణ యూనిట్ ఇన్చార్జి లు ఉదయ్ కుమార్, సుబ్రమణి, ప్రకాష్, బాబు, వెంకటేష్, రామచంద్ర, నాయకులు రామయ్య , పి.ఎస్. మంజునాథ్, భాను, భారీగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

ప్రజాశక్తి-కార్వేటినగరం: విద్య,ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఎంపీపీ లతాబాలాజీ అన్నారు. ఆదివారం లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన వంటగదిని సర్పంచ్ పుష్పాంజలి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యాభివద్ధితో పాటు, ఆరోగ్యానికి కూడా పెద్ద పీట వేశారని, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నాడు నేడు పథకం ద్వారా ఎన్నడూ లేని.. విధంగా లక్షలు వెచ్చించి భవనాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్నారని గుర్తు చేశారు. అదే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారాన్ని అందించి చిన్నారుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రతి ఇంటికి లక్షల రూపాయలు సంక్షేమ పథకాల ద్వారా అందుతున్నాయని ప్రతి సామాజిక వర్గం లబ్ధి పొందుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రానికి సంబంధించిన వంట గదిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ జన్వీనర్ ధనంజయవర్మ, నాయకులు చిన్నరెడ్డి, సర్వేశ్వర్.పురంధర్ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా పలమనేరు పరిరక్షణ సమితి వార్షికోత్సవం

ప్రజాశక్తి-పలమనేరు : పలమనేరు పరిరక్షణ సమితి 6వ వార్షికోత్సవాన్ని పిపిఎస్ అధ్యక్షుడు సుబ్రమణ్యం పిళ్ళై ఆధ్వర్యంలో స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆనందబాబు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకష్ణ మాట్లాడుతూ పలమనేరు పరిరక్షణ సమితి సొంత భవనం నిర్మాణానికి స్థలం కేటాయింపు కోసం శాసన సభ్యుల దష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని, సంస్థ చేస్తున్న కార్యక్రమాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు సన్మానించారు. కె.సోమసుంద్రారెడ్డి, కార్యదర్శి నరసింహులు, డా.మహమ్మద్, కాప్పల్లి రవీంద్ర రెడ్డి, జి.జయచంద్ర, టి.ఎస్. సయీద్ అహ్మద్, రేవనూరు శ్రీధర్ శర్మ, జూటూరు మనోహర్ గుప్త, ద్వారకొండ జయపాల్ తదితరులకు ఉత్తమ సేవా పురస్కారాలు-2023 అందజేశారు. పీపీఎస్ కార్యక్రమాలలో సహకరించిన ఉదయ్,మధు కాలేజ్ క్రిష్ణమూర్తి రెడ్డి, శ్రీ సాయి చైతన్య కాలేజ్ కిషోర్, ఆదర్శ విద్యా సంస్థలు శ్రీనివాసులు, బ్రహ్మర్షి విద్యా సంస్థల రమేష్, గుణశేఖర్, వై.రమణ లను సత్కరించారు. కార్యక్రమంలో ఆకుల గజేంద్ర, శ్రీపురం సీతారామయ్య, సిద్దయ్య, జీలూభాయ్, తులసినాథం నాయుడు,తాతయ్య నాయుడు హరి, దేవా, పోన్ముడి, రెడ్డెప్ప,విజయ కుమార్ రెడ్డి, సన్నీరాజు, శేషు రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోంది..!

ప్రజాశక్తి-వి.కోట : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం రైతులను దగా చేస్తోందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి మండిపడ్డారు. మండల పరిధిలోని యాలకల్లు పంచాయతీ పరిధిలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో అధికారం చేపట్టిన వైకాపా ప్రభుత్వం ప్రజలను రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి వేసిందని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలపై అప్పుల భారంతో పాటు ధరల భారాన్ని కూడా మోపి కోలుకోలేని విధంగా చేసిందన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రులు గా పనిచేసిన నందమూరి తారక రామారావు తోపాటు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రైతులకు అన్ని విధాలా సహాయ సహకార అందించడంతోపాటు ఉచిత విద్యుత్తును అందజేశారు. ప్రస్తుత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మోటార్లకు మీటర్లు బిగించి రైతులు ఉరి తాళ్లు బిగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పులివర్త నాని, మండల పార్టీ అధ్యక్షుడు రంగనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు , రాంబాబు ఈశ్వర్ గౌడ్ , మాజీ జెడ్పిటిసి విశ్వనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద ఉప్పరపల్లిలో జల్లికట్టు

ప్రజాశక్తి- సోమల: సోమల మండలం పెద్ద ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం జల్లికట్టు(పశువుల పండుగ) జన సందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. పసలమంద ప్రాంతంలో ప్రతి ఏటా పశువుల పండుగ సందర్భంగా జల్లికట్టు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆదివారం జల్లికట్టును మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించారు. గ్రామంలోని పశువులన్నిటిని పసల మంద వద్దకు తీసుకువచ్చి డప్పు వాయిద్యాలతో వాటిని బెదిరిస్తూ పరుగులు తీయించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన పలు పశువులకు వాటి కొమ్ములకు కట్టిన ప్రభలు అందులో ఉంచిన నగదు కోసం జల్లికట్టులో పాల్గొన్న యువకులు పోటీపడి పశువుల వెంట పరిగెత్తారు. ఈ క్రమంలో పలువురు యువకులు, గ్రామస్తులకు గాయాలయ్యాయి. సోమల మండలం ఇతర చుట్టుపక్కల మండలాల నుండి అధిక సంఖ్యలో జల్లికట్టు చూడడానికి ప్రజలు భారీగా విచ్చేశారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

ప్రజాశక్తి-పలమనేరు: పెంగరగుంట గ్రామపంచాయతీ పరిధిలో రెండు రోజులపాటు ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని వైసిపి రూరల్ మండల అధ్యక్షులు బాలాజీ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. మొదటిరోజు తావడపల్లి, పెంగరు గుంట, కోతిగుట్ట జంగాలపల్లి, ఏటిగడ్డ ఇండ్లు , రెండో రోజు మంగళవారం చిన్న కుంట, ఇంద్రానగర్ బండ మీద ఇండ్లు, ముసలమడుగు గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

పోలీస్ పరీక్షలకు 13 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - బంగారుపాళ్యం: పోలీసు కానిస్టేబుల్ పరీక్షకు 13 మంది గైర్హాజరు అయినట్లు డీఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో పోలీసుల ప్రవేశ పరీక్ష జరిగింది. 300 మంది దరఖాస్తు చేసుకోగా 287 మంది హాజరయ్యారు. కార్యక్రమంలో సీఐ నరసింహారెడ్డి, ఎస్ఐ మల్లికార్జున్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

దబ్బర రాజేష్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి-క్యాంపస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం పరిశోధక విద్యార్థి దబ్బర రాజేష్ కు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆచార్య పి.కుసుమ హరినాథ్ పర్యవేక్షణలో 'సోషియో హిస్టారికల్ పర్స్పెక్టివ్స్ ఇన్ ద నావెల్స్ ఆఫ్ కునాల్ బసు' అనే అంశం పైన పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినందుకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు ఆచార్యులు, పరిశోధకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

సాహిత్య విభాగంలో కిరణ్ శంకర్ భట్‌కు...

రాష్ట్రీయ సంస్కత విశ్వవిద్యాలయం సాహిత్య విభాగం పరిశోధన విద్యార్థి కిరణ్ శంకర్ భట్ కి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ విభాగం ఒక ప్రకటనలో తెలిపింది. సాహిత్య విభాగం ఆచార్యులు చక్రవర్తి రంగనాథ వర్యుల మార్గదర్శకంలో "ఆచార్యులు హెచ్. వి. నాగరాజవర్యులచే రచింపబడిన శతక కావ్యాల సాహిత్యక దష్టిలో విమర్శనాత్మక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకు గాను ఇతనికి డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసినట్లు తెలిపారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లలో అనేక పరిశోధన పత్రాలను ప్రచురించినట్లు వివరించారు.

పేదలకు కంటి వైద్యసేవలు

ప్రజాశక్తి-కేవీబీపురం: కేవీబీపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం తిరుపతి బోర్డు చైర్ పర్సన్ సరస్వతి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. 100 మందికి పైగాయ హాజరై వైద్య సేవలు పొందారు. 50 మందికి ఉచితంగా అద్దాలు అందించారు. 25 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో పద్మావతి మహిళా అభ్యుదయ సంఘం మేనేజింగ్ డైరెక్టర్ వెంకట మురుగేష్, వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

ఆషా సంస్థ సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి -రేణిగుంట: గుత్తివారిపల్లి పంచాయతీలో ఆషా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు చేస్తున్న సేవలు ప్రశంసనీయమని గుత్తివారిపల్లి సర్పంచ్ మంజుల అన్నారు. రేణిగుంట మండలం గుత్తివారి పల్లి పంచాయతీ లోని ఆర్‌పీ అగ్రహారంలో ఆదివారం ఆషా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, సంస్థ ముఖ్య సలహాదారులు అమ్ములు రాజు, అనిల్, ఆశ వర్కర్ భారతి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు మండలం సిరుగురాజుపాళెం పంచాయతీలో రెండు ట్రాన్స్‌ఫార్మర్లు పూర్తిగా కాలిపోవడంతోపాటు పూర్తిగా పనిచేయకపోవడంతో విషయాన్ని సర్పంచ్ మురళీ మోహన్‌యాదవ్ మంత్రి ఆర్.కె.రోజా దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే సంబంధిత ట్రాన్స్‌కో అధికారులకు సూచించారు. వెంటనే ఏఈ రవి స్పందించి ఆదివారం గ్రామంలో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు. సర్పంచ్‌తోపాటు గ్రామస్థులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిత, జేఎల్ఎం గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

6న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: జగనన్న కాలనీల్లో ఇంటి నిర్మాణాలకు లబ్ధిదారులకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఉచితంగా ఇచ్చేంతవరకు పోరాటాలకు సిద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం 3వ వార్డులో గరుడాద్రి నగర్, ప్రగతినగర్, నారాయణపురం, తెల్లగుంట కాలనీలలో సీపీఐ బందం తిరిగి లబ్ధిదారులను గుర్తించి సంతకాల స్వీకరణ చేపట్టారు. ఈనెల 30 వరకు అన్ని మండల కార్యాలయాల్లో అర్జీలు ఇవ్వాలని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీన జగనన్న ఇళ్ల లబ్ధిదారులతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేయాలన్నారు. టిడ్కో ఇళ్లు, జగనన్న కాలనీ లబ్ధిదారుల సమస్యలపై విజయవాడలో ఫిబ్రవరి 22న రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య, నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్, కత్తి రవి, బండి చలపతి, ఉదయ్, రామకష్ణ, మూడో డివిజన్ కన్వీనర్ ఆర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి-వడమాలపేట: వడమాలపేట మండలం వడమాల గ్రామంలో రూ.15 లక్షలతో డ్రైనేజీ పనులకు ఆదివారం రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్.కె.రోజా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రైనేజీ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని.. త్వరగా పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

గంధపు మహోత్సవంలో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : గేట్ పుత్తూరులోని మేదర వీధిలోని ఖాదర్‌వలీ దర్గాలో గత మూడు రోజులుగా ఖాదర్ వలీ, గంధపు ఉత్సవం వైభవంగా జరిగింది. ఆదివారం ముగింపు సందర్భంగా సుమారు 3 వేల మంది పేదవాళ్లకు ముస్లిం యూత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. యూత్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకగా సుమారు 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఖాదర్ వలీ దర్గా ఉత్సవానికి సహకరించిన మత పెద్దలు ఎస్ జె. ఖలీల్, ఎస్ ఏ ఇలియాస్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వీఎం మాహీన్, గులాబ్ ఖాన్, నాజర్, యూనుస్ మస్తాన్, హుస్సేన్, బాబు, మస్తాన్‌లకు ధన్యవాదాలు తెలిపారు.

బ్రాహ్మణతాంగల్‌లో పాము హల్‌చల్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : నారాయణవనం మండలంలోని బ్రాహ్మణతాంగల్ దళితవాడలోని ఓ ఇంట్లోకి పాము వెళ్లి హల్‌చల్ చేయడంతో భయాందోళనకు గురయ్యారు. స్నేక్ శ్రీకాంత్‌కు సమాచారం అందడంతో గ్రామానికి చేరుకొని పామును పట్టుకుని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.1214/2019 in O.S.NO:585/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై అర్జీ నందు (Petitioner) 1.2. ప్రతివాదులు (Respondents) గా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టు నందు 30-01-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 30/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి

కదిరి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.NO:585/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై దావా నందు 1.2. ప్రతివాదులు గా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టు నందు 30-01-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 30/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.1220/2019 in O.S.NO:590/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై అర్జీ నందు (Petitioner) 1.2. ప్రతివాదులు (Respondents) గా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టు నందు 31-01-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 31/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.NO:590/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై దావా నందు 1.2. ప్రతివాదులుగా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తేదిన కోర్టు నందు 31-01-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 31/01/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
I.A.NO.493/2019 in O.S.NO:610/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై అర్జీ నందు (Petitioner) 1.2. ప్రతివాదులు (Respondents) గా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తెలిపిన కోర్టు నందు 10-03-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 10/03/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి

కదిరి అదనపు జూనియర్ సివిల్ జడ్జిగారికోర్టులో
O.S.NO:610/2019.
Between:
టి.యస్.నజీర్ @ తలుపుల నజీర్ ...వాది
మరియు
యం.రౌనత్ బేగమ్ మరియు యిరువురు ... **ప్రతివాదులు**
To
1. యం.రౌనత్ బేగమ్ W/o Late ముదివేడు అయూబ్ బాష,
2. యం.నిజామోద్దీన్ S/o Late ముదివేడు అయూబ్ బాష,

యం.యం.డీలక్స్ థియేటరు వద్ద రొంపిచెర్ల, చిత్తూరు జిల్లా, అయిన మీరు యిరువురు పై దావా నందు 1.2. ప్రతివాదులుగా ఉన్నారు. మీ హాజరు నిమిత్తము పైన తేదిన కోర్టు నందు 10-03-2023 10-30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు యిరువురు, సదరు తేదిన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టు వారి యెదుట మీరు కుద్దున గానీ లేదా మీ అనుమతి పొందిన న్యాయవాది ద్వారా గానీ హాజరు అయి. పై అర్జీ నందు మీ అభ్యంతరములు ఏవైన ఉన్న యెడల తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున కోర్టు వారు మిమ్మల్ని గైరుహాజరుగా భావించి ఎక్స్‌పార్టీ తిర్మానము చేయుదురని పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసు ద్వారా ప్రకటన చేయబడినది.
(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)
వాయిదా తేది: 10/03/2023
స్థలం:కదిరి
ఎన్.సత్యనారాయణ గుప్త,
వాదిపరం వకీలు, కదిరి